“మీలో ఎవరైనా “శుక్రవారము నమాజు కొరకు వస్తున్నట్లయితే, వారు తలస్నానం చేయాలి”

అబ్దుల్లాహ్ ఇబ్న్ ఉమర్ (రదియల్లాహు అన్హుమా) ఉల్లేఖన: “రసూలల్లాహ్ సల్లల్లాహు
అలైహి వసల్లం ఇలా పలుకగా నేను విన్నాను: “మీలో ఎవరైనా “శుక్రవారము నమాజు కొరకు వస్తున్నట్లయితే, వారు తలస్నానం చేయాలి”. [ప్రామాణికమైన హదీథు] [అల్ బుఖారీ మరియు ముస్లిం నమోదు చేసినారు]

ఈ హదీథులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుక్రవారపు నమాజుకు రావాలనుకునే వారు ‘జనాబత్ గుస్ల్’ చేసిన మాదిరిగా గుస్ల్ చేయాలని, దాని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ‘జనాబత్ గుస్ల్’ అంటే సంభోగానంతరం చేయు తలస్నానం.

http://www.sunnah.global/hadeeth/te/show/5394